రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధికి ఆశీస్సులు కోరా : మంత్రి అనగాని

తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:

రాష్ట్రం అన్ని రంగాల్లో,అన్ని విధాలా అభివృద్ధి చెందే దిశగా దేవదేవుడు శ్రీవారి ఆశీస్సులు కావాలని వేడుకున్నానని ,ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగిన శక్తిని ఇవ్వాలని కోరానని రాష్ట్రరెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి హోదాలో ఆయన తొలిసారిగి మంగళవారం ఉదయం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, టిడిపి నాయకులు పోతుగుంట విజయబాబు, డాక్టర్ బాలసుబ్రమణ్యంతో కలసి వెంకన్నను దర్శించుకున్నారు.

తిరుపతి - చిత్తూరు

ధర్మమార్గంతోనే శ్రీవారి అనుగ్రహం

-టిటిడి ఈఓ,అదనపు ఈఓ శుభాకాంక్షలు

తిరుమల,అక్టోబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:

సనాతన హిందూ ధర్మాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడవడం ద్వారా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అనుగ్రహానికి పాత్రులుకాగలరని టిటిడి ఈఓ జె.శ్యామల రావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. చెడుపై సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని జరుపుకుంటామని తెలిపారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దీపావళి పర్వదినం సందర్భంగా మంగళవారం దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దీవెనలుతో అందరూ దీపావళిని జరుపుకోవాలన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అమలుకు శ్రీకారం
జిల్లా అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా : మంత్రి అనగాని సత్యప్రసాద్

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని, దీపావళి నుండి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ అమలు చేయడం జరుగుతుందని తిరుపతి జిల్లా ఇంచార్జి మంత్రి, రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో తిరుపతి జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి సుబ్బరాయుడులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రగతిపై కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, శాంతి భద్రతలపై జిల్లా ఎస్పి వివరించగా పలువురు ప్రజా ప్రతినిదులు లేవనెత్తిన అంశాలపై చర్చించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి మార్గదర్శనంలో తిరుపతి జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై శాంతి భద్రతలపై సమీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామి కొలువైన జిల్లాలో ఇంచార్జి మంత్రిగా తాను రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు సమాంతరంగా అభివృద్ధి చెందాలని పనిచేస్తున్న విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. మొదటగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐదు పైళ్లపై మెగా డిఎస్సి, ల్యాండ్ లైటిలింగ్ యాక్ట్ రద్దు, పెంచిన పెన్షన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, స్కిల్ సెన్సస్ పైళ్లపై సంతకం పెట్టారని అన్నారు. గంజా అరికట్టడానికి పోలీస్ జిల్లాలో చర్యలు చైతన్య పరచడం, ఎన్ఫోర్స్ చేయడం, కేసులు పెట్టడం జరుగుతుందని మన రాష్ట్ర ముఖ్యమంత్రి గంజా, డ్రగ్స్ రహిత రాష్ట్రం దిశగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వానికి లేదని, గతంలో 2015 - 19లో మిగులు విద్యుత్ ద్వారా ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించామని అన్నారు. రాబోవు జనవరి 2025 నాటికి ఆర్‌అండ్‌బి రోడ్లను గుంతలు లేని రోడ్డుగా చేసే దిశలో భాగంగా కేబినేట్ నిర్ణయం తీసుకుని పనుల మం జూరుతో పాటు పనులు ప్రారంభించి చర్యలు చేపడుతున్నామని అన్నారు. తిరుపతి జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, మంచి సమాజం ఏర్పాటుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుదీర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, కొరుగొండ్ల రామకృష్ణ, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తదితర ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి మున్సిపల్ కమిషనర్ నారపురెడ్డి, మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పుత్తూరు మునిసిపాలిటీలో కొనసాగుతున్న అవినీతి

ప్రజాధనం దుర్వినియోగం

పుత్తూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త :

గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పుత్తూరు మునిసిపాలిటీలో జరిగిన అవినీతి ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనూ కొనసాగుతోంది. ప్రజలు ఆస్తి. నీటి పన్ను రూపేణా చెల్లించిన సాధారణ నిధులను అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై దుర్వినియోగం చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వంలో మునిసిపాలిటీలో కూడా వైసిపికి మెజార్టీ కౌన్సిలర్లు వుండడం వల్ల ఇష్టానుసారంగా ప్రజల సొమ్మును స్వాహా చేశారు. 2021లో సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ కట్ట కుంగినపుడు సుమారుగా అయిదు లక్షల రూపాయలతో పూర్తయ్యే పనికి దాదాపు రూ. 40 లక్షల రూపాయలు ఖర్చయినట్టు దొంగ బిల్లులు పెట్టి ప్రజల సొమ్మును దిగమింగారు. మంచినీటి సరఫరాకు వినియోగించే విద్యుత్ మోటార్ల మరమ్మతుల అంశం అవినీతిపరులకు అక్షయ పాత్రలా మారిపోయింది. సగటున ప్రతి నెల మోటార్లు రిపేర్లకంటూ లక్షలాది రూపాయలు ఖర్చు చూపిస్తున్నారు. ఒక విద్యుత్ మోటారు కొంటే గ్యారంటీ, వారంటీలు వుంటాయి. మొదటి సంవత్సరంలో మోటారు పాడైతే దాని స్థానంలో కొత్తగా మరొక మోటారు ఇస్తారు, ఆ తర్వాత రెండేళ్ల పాటు రిపేర్లను ఆయా కంపెనీలే ఉచితంగా చేస్తాయి. సాధారణంగా ఏ విద్యుత్ మోటారు కూడా కొనుగోలు చేసిన రెండేళ్ల వరకూ రిపేర్‌కు రాదు. ఈ విషయంలో అధికారులు మరో మ్యాజిక్ కూడా చేస్తున్నారు. ఒకసారి మోటారు రిపేర్లని, మరొకసారి మోటార్లలో స్టార్టర్లు పాడైయ్యాయని, ఇంకొకసారి ఆ మోటార్లలో రాగి వైరు పోయిందని ఒకే మరమ్మతు అంశానికి నాలుగైదు రకాలుగా ఖర్చు పెడుతూ ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారు. ఇదే విధంగా పైప్‌లైన్ మరమ్మతులు కూడా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు డబ్బులు సంపాదించిపెడుతున్నాయి. ఎక్కడో ఒక చోట పైప్‌లైన్ మరమ్మతులంటూ లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న కౌన్సిల్ సమావేశంలో కూడా మోటారు, పైప్‌లైన్ మరమ్మతుల కోసం సుమారు 15 లక్షలను ఎజెండాలో పేర్కొన్నారు. బ్లీచింగ్ పౌడర్‌ను కూడా వదిలిపెట్టడం లేదు. బ్లీచింగ్ పౌడర్‌కు రూ. 2 లక్షలు మంజూరు చేయాలని ప్రతిపాదించారు. అవసరానికి మించి కొనుగోలు చేయడం వల్ల గత వైసిపి ప్రభుత్వంలో సుమారు 3 లక్షల రూపాయల విలువ చేసే బ్లీచింగ్ పౌడర్ గడ్డ కట్టుకుని పోయి వృధా అయిపోయింది. అవసరమైనంత మేరకు బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయకుండా కమీషన్ల కక్కుర్తితో లక్షల రూపాయలతో బ్లీచింగ్ పౌడర్‌ను కొనుగోలు చేస్తున్నారు. కాంట్రాక్టు పనుల విషయంలో అధికారులు అతి తెలివి ప్రదర్శిస్తున్నారు. ఉదాహరణకు ఒక లక్ష రూపాయల పనికి ఒక కాంట్రాక్టర్‌తో అయిదు శాతం అదనంగా టెండరు వేయించి, మరొక వ్యక్తితో రెండు శాతం లెస్‌కు వేయిస్తున్నారు. దాంతో ఆటోమేటిగ్గా లెస్ వేసిన కాంట్రాక్టర్‌కు పని దక్కుతుంది. ఈ విధంగా కాంట్రాక్టు పనులు కొందరికే దక్కే విధంగా అధికారులు పావులు కదుపుతున్నారు. ప్రభుత్వాలు మారినా అధికారులు తీరు మారకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

పకడ్బందీగా పారిశుధ్య నిర్వహణ

- పన్నుల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి
- కలెక్టర్ సమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యంను పకడ్బందీగా నిర్వహించి పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్ద ఆరోగ్య సమాజ ఆవిష్కరణకు నడుం బిగించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో మంగళవారం కలెక్టర్ సుమిత్‌కమార్ ఎంపిడిఓలు, ఇఓఆర్డీలతో ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు, పారిశుధ్య నిర్వహణ, మంచినీటి సరఫరా, పన్నుల వసూళ్ళు, సిసి రోడ్ల పురోగతి తదితర అంశాలపై జడ్పీ సిఇఓ రవికుమార్ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి పార్వతితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో కల్టెర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని, ప్రతి గ్రామం పరిశుభ్రంగా వుంచడానికి అవసరమైన చర్యలు తీసుకునేల పంచాయతీ సెక్రటరీలకు దిశా నిర్ధేశం చేయాలన్నారు. పారిశుధ్య లోపంలో భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు తలెత్తకుండా మంచినీటి ట్యాంకులను ప్రతి పదిహేను రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వీటి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయకుంటే డిఎహెచ్ఓ కార్యాలయ సిబ్బంది వీటి నివేదికను సమర్పించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పంచాయతీ సెక్రటరీలు ఎఎన్ఎంలతో సమన్వయం చేసుకుని వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పన్నుల వసూళ్ళపై ఎక్కువ శ్రద్ధ కేంద్రీకరించాలని, దీని ద్వారా గ్రామ పంచాయతీలు మరింత అభివృద్ధి చెందే అవకాశం వుంటుందన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు వున్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవడానికి ఎంపిడిఓలు ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. అలాగే క్షేత్ర స్థాయిలో సచివాలయ సిబ్బంది పనితీరును పరిశీలించాలని, ప్రభుత్వ సేవలు అందిస్తున్నారా! లేదా! పరిశీలించి వారికి తగు సూచనలు జారీ చేయాలని ఆదేశించారు.

15నిమిషాల్లో వచ్చేస్తానంటూ..పరలోకాలకు...

తొట్టంబేడు, అక్టోబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని ఓప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న యువకుడు కొప్పల.నారాయణ(25)విధి నిర్వహణ ముగించుకుని తన ద్విచక్రవాహనంపై చిమ్మచీకటి ఆరులైన్ల రోడ్డు భార్యతో మాట్లాడుకుంటూ మరో 15నిమిషాల్లో ఇంటికి చేరుకుంటానని బిడ్డ బువ్వతినిందా అంటూ ముచ్చటించుకుంటూ మాట్లాడిన భర్త ఉదయం వరకు ఇంటికి చేరలేదు. ఏం జరిగిందో అంతుపట్టని భార్య మనసు కకావికలం అయింది..భర్త ఏమయ్యాడు అనే అర్థమనస్కుతో దారిలో వెతగా రామానాయుడు ఎస్టీ కాలనీ సర్వీసు రోడ్డు వద్ద అదుపుతప్పి పొదల్లో పడిపోయాడు. తెల్లారేసరికి విగతజీవిగా మారాడు. తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుచ్చినాయుడు కండ్రిగ మండలం జోగికండ్రిగకు చెందిన కొప్పల ధర్మయ్య కుమారుడు కొప్పల నారాయణ(25) డిగ్రీ వరకు చదివి మండలంలోని రౌతుసూరమాల సమీపంలోని ఓప్రైవేటు పరిశ్రమలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. నారాయణకు పెళ్ళకూరు మండలంకు నెలబల్లికి దళితవాడకు చెందిన సమీరాతో ఏడాదిన్నదిన్నర క్రితం వివాహమైంది. వీరికి

మృతిచెందిన నారాయణ(ఇన్‌సెట్‌లో నారాయణ ఫైల్‌ఫోటో)

ఏడాది వయస్సు ఉన్న కుమారుడు ఉన్నాడు. ఈక్రమంలో భార్య సమీరా, కొడుకుతో కలసి పుట్టింటికి వెళ్ళింది. ఆమెను చూసేందుకు నారాయణ రెండు రోజుల క్రితం నెలబల్లికి వెళ్లారు. సోమవారం ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం దిచక్రవాహనంలో శ్రీకాళహస్తిపట్టణానికి వెళ్ళి తిరిగి వస్తూ తన మేనత్త గ్రామమైన తాటిపర్తికి చేరుకున్నాడు. రాత్రి 10గంటలు దాటుతున్నా నారాయణ ఇంటికి రాకపోవడంతో సమీరా భర్తకు పోన్‌చేసింది. ఎక్కడున్నావంటూ మార్గమద్యలో నాయుడుపేట- మదనపల్లి జాతీయరహదారి అతి సమీపంలో రామానాయుడు

కుటుంబంలో విషాదం

ఎస్టీ కాలనీ వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి బండరాయిని డీకొట్టడంతో ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ నారాయణ ముళ్ళపొదల్లోపడి అక్కడికక్కడే ప్రాణాలు విడిచినట్లు ఎస్ఐ తెలిపారు. రాత్రివేళ కావడంతో ఈ మార్గంలో ఎవ్వరు గమనించకపోవడంతో ఉదయం అటుగా వెళ్ళిన వాహనదారులకు , భార్య సమీర బంధువులకు సమాచారం అందించడంతో వారు ఆరాతీయగా రోడ్డు పక్కన ముళ్ళపొదల్లో నారాయణ మృతదేహం కనిపించడంతో చూసి నిర్ఘాంతపోయారు.సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హైవేపై సూచికబోర్డులు, లైట్లులేకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. భర్త మృతిచెందాడని తెలుసుకున్న భార్య సమీర, కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూండడం చూసి స్థానికులు ఇదేం ఘోరం అంటూ వాపోతున్నారు.

నవంబర్ 1న కేదార గౌరీ వ్రతం

శ్రీకాళహస్తి,అక్టోబర్ 29 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే కేదార గౌరీ వ్రతాన్ని శుక్రవారం నిర్వహించుటకు ఆర్చకులు నిర్ణయించినట్లు ఆలయాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు.ఈ పూజలు మహిళల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించబడు తుందన్నారు.ఈ ఏర్పాట్లకు సంబంధించి ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ అధికారులు,అర్చకులు,వేదపండితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఏర్పాట్లకు సంబంధించి దిశ దెశ నిర్దేశం చేసారన్నారు. ఈ ఉత్సవం మహిళల మనోభావాలకు అనుగుణంగా నిర్వహిస్తారు. కాబట్టి సామూహిక కేదార గౌరీ వ్రతాన్ని రాయలవారి మండపంలో ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.ఈ ఏడాది ఏర్పాట్లతోపాటు విద్యుత్‌దీకరణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. సుమారు పాతికేళ్ళుగా ఇక్కడ కేదార గౌరీ వ్రతాన్ని సామూహికంగా నిర్వహిస్తున్నారు. ఇళ్ళలో నిర్వహించుకోలేని వారు ఆలయంలో పాల్గొంటున్నారు. గతంలో నోములను మహిళలు ఆలయంలోని అమ్మవారి ఆలయం వద్ద జరిపించుకునే వారు. అయితే ఈ అసౌకర్యాన్ని గుర్తించిన అప్పటి పాలకులు ధర్మకర్తల మండలి చైర్మెన్ స్వర్గీయ కొండుగారి శ్రీరామమూర్తి స్థానికులు అప్పటి నాయకులతో చర్చించిన మీదట సామూహికంగా నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్రతాన్ని భారీ ఎత్తున నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఈ వ్రతంలో పాల్గొనే మహిళలకు ఆలయం తరఫున వాయనాలు అందించటమే కాకకుండా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసామన్నారు. ఆలయంలో నిర్వహించే సేవలు, రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా జరుగుతాయని వివరించారు.నవంబర్ 5న నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినట్లు ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు.

వరి విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారస్తులు

అయోమయంలో అన్నదాతలు - ప్రేక్షక పాత్రలో పాలకులు అధికారులు

వెంకటగిరిరూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లాలో రైతులు వరి సాగుకు సిద్ధం అవుతున్న తరుణంలో వరి విత్తనాలు కోసం రైతుల తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. అంతే కాకుండా వ్యవసాయశాఖ కేవలం ఒక ఎకరానికి సరిపడే విధంగా 30కేజిలు మాత్రమే. అవి రైతులకు సక్రమంగా అందించలేక పోవడంతో కొందరు వ్యాపారస్తులు ఇదే అదునుగా చేసుకోని నెల్లూరు మసూరా రకం వరి విత్తనాలను ఏకంగా 1400 వందలు నుంచి 1600 వందల వరకు విక్రయించి, తమ జేబులు నింపుకొంటున్నారనే విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి. ఇతర జిల్లాలకు వెళ్ళి మరి, వరి విత్తనాలు కొనుగోలు చేసుకోనే దుస్థితి నెలకొని ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు విత్తనాలు పురుగుమందులు, ఎరువులు కొనుగోలు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించక పోవడంతో వ్యవసాయ సాగుకు అన్నదాతలు బ్యాంకుల్లో రుణాలు అడుగుతన్న ఎలాంటి రుణాలు ఇవ్వక పోవడంతో రైతులు పరిస్థితి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వ్యవసాయం సాగు ఏలా చెయ్యలో తెలియక తిక మక పడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలోని రైతులు వరి సాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నా వర్షాలు అంతంత మాత్రమే కురవడంతో పరిస్థితులు అందుకు అనుకోలించక పోవడంతో సాగు కష్టతరంగా మారింది. అన్నదాతలు తమ గోడు ఎవ్వరికి చెప్పుకోవాలో

అర్థం కాక. అటు పాలకులు పట్టించుకోక పోవడం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో రైతులను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అన్నదాతలు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్ళి అధిక వడ్డీలకు నగదు తీసుకొని వ్యవసాయం సాగు చేసుకోనే దుస్థితి నెలకొంది. పాలకులు చోరవ తీసుకోని అన్నదాతలను అదుకోనే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరతున్నారు.

ఏపీఐఐసీకి కేటాయించిన భూములకు సంబంధిత నిర్ణయం ప్రభుత్వానిదే

- జాయింట్ కలెక్టర్ విద్యాదరి

నగరి, అక్టోబరు 29 ప్రభాతవార్త: మండలంలోని వీకేఆర్ పురం గ్రామ శివారుల్లో ఏపీఐఐసీకి కేటాయించిన భూముల్లో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ప్రభుత్వమే తీసుకోవాలని జాయింట్‌కలెక్టర్ విద్యాదరి అన్నారు. ఈ గ్రామంలోని కొండల్లో క్రషర్లు ఏర్పాటు చేయడానికి 2018లో దరఖాస్తు చేసుకున్న వారు అనుమతుల కోసం జిల్లా కలెక్టర్‌ని సంప్రదించగా ప్రజాభిప్రాయ సేకరణ, పర్యావరణ కాలుష్య పరిశీలన నిమిత్తం క్రషర్లకు దరఖాస్తు చేసి ప్రాంతంలోనే గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామ పెద్దలు కొందరు గ్రామంలో క్రషర్లకు అనుమతి ఇస్తే పంచాయతీ రెవెన్యూ పెరుగుతుందని గ్రామం అభివృద్ధి అవుతుందని, తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, కొందరు గ్రామంలో కాలుష్యం పెరుగు తుందని సూచించారు. ఏపీఐఐసీకి చెందిన అధికారులు మాట్లాడుతూ క్రషర్లకు దరఖాస్తు చేసుకున్న స్థలం ఎప్పుడో ఏపీఐఐసీ వారికి కేటాయించేశారన్నారు. ఈ ప్రాంతంలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు నిమిత్తం కొన్ని కంపెనీలు ముందుకు వస్తున్నాయని, రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వారు వెనుకడుగు వేస్తున్నారన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఏపీఐఐసీకి కేటాయించిన భూములపై వారికే పూర్తి హక్కు ఉంటుందని దానిపై తాము సొంత నిర్ణయాలు తీసుకోలేమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ రవికుమార్, ఎన్‌వీ రాన్‌మెంట్ మైన్స్, ఏపీఐఐసీ అధికారులు పాల్గొన్నారు.

కుప్పంలో పల్లెలను స్వర్ణగ్రామాలుగా మార్చడమే లక్ష్యం

- కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్

కుప్పం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గంలోని పల్లెలను స్వర్ణగ్రామాలుగా మార్చడమే తమ లక్ష్యమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కడ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం అభివృద్ధికి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత డా॥ సురేష్‌బాబులు సహకరిస్తున్నారన్నారు. కుప్పంలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కుప్పంలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కుప్పం ప్రాంతంలో బిటెక్, ఇతర కోర్సులు చదివిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు అమెరికాకు చెందిన వన్‌అండ్‌వన్‌బి సంస్థతో మౌఖిక ఒప్పందం చేసుకున్నామన్నారు. వీరు 3-4నెలలకు ఓసారి వందమంది యువతకు శిక్షణ ఇచ్చి వారే ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. అలాగే ఎలిప్, కెవిన్‌కేర్, జూబ్లెంట్ వంటి ఏడెనిమిది సంస్థలు తమను సంప్రదించారని వీరు త్వరలోనే కుప్పంలో పరిశ్రమల ఏర్పాటుకు ఖరారు చేసుకుంటారన్నారు. ఈ పరిశ్రమల ద్వారా మరో ఏడువేలమందికి ఉపాధి లభిస్తుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నీటి సరఫరాకు 93కోట్ల జెజెఎం నిధులు, డ్రైన్లకు 110కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అలాగే రోడ్ల మరమ్మత్తులకు 15 కోట్లు, పాఠశాలల అభివృద్ధికి 110కోట్లు, హాస్టళ్ల మరమ్మత్తులకు 15 కోట్లకు ప్రతిపాదనలు పంపామన్నారు. త్వరలోనే హాస్టళ్ల మరమ్మత్తుల పనులు ప్రారంభిస్తామన్నారు. వచ్చే ఏడాది జూలైకల్లా కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభిస్తామన్నారు. శాంతిపురంలో కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) ఏర్పాటుకు 51 ఎకరాలు కేటాయించామన్నారు. జిల్లా కలెక్టర్ సహకారంతో ప్రభుత్వ అవసరాల కోసం కుప్పంలో 4వేల ఎకరాల భూములు గుర్తించామన్నారు. కుప్పం మున్సిపాలిటీకి మంజూరైన 50కోట్ల నిధులతో మొదటి విడతగా బస్టాండు, పార్కులు, పట్టణ సుందరీకరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు. ఆరు నెలల్లో కుప్పం మున్సిపాలిటీని ఆదర్శంగా మార్చుతామన్నారు. పట్టణంలో సిసి టివిలు సైతం ఏర్పాటుచేస్తామన్నారు. నవంబర్ 13 నుంచి నియోజకవర్గంలో తాను మన పంచాయతీ - మన ప్రభుత్వం నినాదంతో ప్రజాదర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుడతానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మరో 12వేల మరుగుదొడ్లు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలోనే హౌసింగ్, గ్యాస్ సర్వే చేపడ్తామన్నారు. డిసెంబర్ 2025 నాటికి కుప్పంలో వందశాతం సోలార్ విద్యుద్దీకరణ చేయాలని నిర్ణయించామన్నారు. ఇందుకు కేంద్రం 60శాతం నిధులు భరిస్తుందన్నారు. త్వరలోనే 10కోట్లతో ఎన్టీఆర్ సుజల మదర్ ప్లాంట్ల మరమ్మత్తులు చేపట్టి అన్ని గ్రామాలకు సుజల జలాలు అందేలా చర్యలు చేపడ్తామన్నారు. పాత ఆర్టీసీ బస్సుల స్థానంలో ఇ -బస్సులుగా మార్చే సంస్థతో సంప్రదించామని, సంక్రాంతి లోగా కాలుష్యరహిత బస్సును పంపుతా రని, సక్సెసఅయితే మిగతాబస్సులను మార్చడం జరుగుతుందన్నారు.

వృద్ధులు..దివ్యాంగులకు ఉచితంగా చలికోట్లు పంపిణీ

కుప్పంరూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలో రోడ్ల పక్కన ఉన్న వృద్ధులు, వికలాంగులకు కుప్పం సమాచారం సొసైటీ సభ్యుడు అర్షన్ తన జన్మదినం సందర్భంగా ఉచితంగా చలికోట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరికొంతమందికి చలిదుస్తులు పంపిణీ చేస్తామన్నారు. పేదలకు సేవ చేయడమే ధ్యేయంగా తమ సొసైటీ పనిచేస్తుందన్నారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడ్తామని తెలిపారు. కార్యక్రమంలో గనిఉల్లా, సురేష్, కలీమ్, ఫైరోజ్, లాలు, సోము పాల్గొన్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం

పెనుమూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త: ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని డ్వామా పిడి రవికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 18వ విడత ఎన్ఆర్ఇజిఎస్ సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి రవికుమార్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 7.42 కోట్ల రూపాయలు ఉపాధి పనులకు వెచ్చించడం జరిగిందన్నారు. ఈ పనులతో మండలంలో మామిడి చెట్ల పెంపకం, పొలాలు, చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టడం జరిగిందన్నారు. పనులను పకడ్బందీగా నిర్వహించాలని తాము తరచు పనులు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించానికి సిబ్బంది చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో డిడిఓ ఉమావాణి, ఎపిడి సుబ్రమణ్యం, ఎపిఓ గుణశేఖర్, జడ్పీసిటిసీ దొరస్వామి యాదవ్, ఎస్ఆర్పి మల్లికార్జున, సూపరిటెండెంట్ పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ వ్యాను ఢీకొని వృద్ధురాలు మృతి

బంగారుపాళ్యం, అక్టోబర్ 29 ప్రభాతవార్త: మండలంలోని గుండ్లకట్టమంచి దళితవాడలో మంగళవారం స్కూల్ వ్యాను ఢీకొని ఓ వృద్ధురాలు మృతి చెందింది. బంగారుపాళ్యంకు చెందిన ఓ ప్రైవేటు స్కూల్ వ్యాను విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడానికి గుండ్లకట్టమంచి దళితవాడకు వెళ్ళింది. బస్సు రివర్స్ చేస్తుండగా వెనుకవైపున వున్న దళితవాడకు చెందిన నాగమ్మ(78)ను స్కూల్ వ్యాను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన నాగమ్మ సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. ఈ మేరకు హెడ్‌కానిస్టేబుల్ కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

బంగారుపాళ్యం, అక్టోబర్ 29 ప్రభాతవార్త: చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి నలగాంపల్లి వద్ద ఈ నెల 26వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి చెందింది. తుంబకుప్పంకు చెందిన ధర్మేంద్ర ద్విచక్రవాహనంలో యాదమరి మండలం ఆరిమాకులపల్లికి చెందిన డి.మమత(33) నలగాంపల్లికి వస్తుండగా నలగాంపల్లి వద్ద స్కూటర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన మమతను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్ళారు. ఆసుపత్రిలో మమత చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది.ఎఎస్ఐ రామచంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంచినీటి ట్యాంకు నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు

బంగారుపాళ్యం, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

మండలంలోని రాగిమానుపెంట హరిజనవాడలో అసంపూర్తిగా వున్న మంచినీటి ట్యాంకు నిర్మాణానికి ప్రభుత్వ పరంగా 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంను రాగిమానుపెంట, కీరమంద, వేపనపల్లి, కొదలమడుగు గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా దళితవాడ ప్రజలకు మంచినీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీ మేరకు నీటి సౌకర్యం కోసం రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. అలాగే బంగారుపాళ్యం-రాగిమానుపెంట రహదారి పనులు త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. టిడిపి సభ్యత్వంను ప్రతి ఒక్కరు తీసుకోవాలని పిలుపునిచ్చారు. రూ.100 సభ్యత్వ రుసుం చెల్లిస్తే రూ.5 లక్షల బీమీ సౌకర్యం పార్టీ అందిస్తుందన్నారు. మండల పరిధిలో ఆరు మంది శాశ్వత సభ్యత్వంను తీసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు జయప్రకాష్, జనార్ధన్‌గౌడు, నాయకులు ధరణి, విక్రమ్, శ్రీనివాసులు, గిరిబాబు, రమేష్, నాగరాజు, చిన్నయ్య, బాలు, నాగరాజనాయుడు, కోకాప్రకాష్, క్రిష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలసిన లక్ష్మణరాజు

చౌడేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కేంద్ర విమానయానశాఖా మంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడును తేదేపా సీనియర్ నాయకుడులక్ష్మణరాజు(పతిరాజు) కలిశారు. బెంగళూరు తాజ్‌హోటల్‌లో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలసి ముందస్తుదీపావళిశుభాకాంక్షలుతెలిపారు. అనం తరం దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించారు. మరో నేత శ్రీరామ్ చినబాబు ఆయన వెంట వున్నారు.

కుప్పం శ్రీతిరుపతి గంగమ్మకు 9.36లక్షల ఆదాయం

కుప్పం, అక్టోబర్ 29 ప్రభాతవార్త

కుప్పం గ్రామదేవత శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారికి భక్తుల కానుకల ద్వారా 9.36లక్షల ఆదాయం లభించింది. మంగళవారం ఇఒలు చలపతి, కమలాకర్, ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డిల నేతృత్వంలో అమ్మవారి ఆలయంలోని హుండీలను లెక్కించారు. ఈ ఏడాది మేలో జాతర ముగిసాక జరిగిన హుండీ లెక్కింపుల తర్వాత ఐదు నెలలకు గాను భక్తులు అమ్మవారికి కానుకల రూపంలో 9.36లక్షలు సమర్పించారు. అలాగే 40గ్రాముల బంగారం, 280 గ్రాముల వెండి లభించింది. కార్యక్రమంలో మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, రాష్ట్ర నేత గోపీనాథ్, కౌన్సిలర్లు జిమ్‌దాము, జాకీర్, నేతలు జయరాంనాయుడు, యశ్వంత్, మంజు, ఆర్ముగం, ఉమాపతి, జనసేన నరేష్, శారదమ్మ, తిరుమగళ్, గీతమ్మ, వేణుగోపాల్, భాస్కర్, బాలు పాల్గొన్నారు.

కుప్పం డిగ్రీ కాలేజ్‌లో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

కుప్పం, అక్టోబర్ 29 ప్రభాతవార్త



కుప్పం డిగ్రీ కళాశాలలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భం గా రంగవల్లులు, మట్టి దీపాల తో కళాశా లను అలంకరించారు. వైస్ ఛైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయం దీపావళికి ప్రతీక అన్నారు. విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన జీవిత మార్గాన్ని ఎన్నుకుని తమ కుటుంబీకుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

రొంపిచెర్ల, అక్టోబర్ 29, ప్రభాతవార్త

ఎంపిపి చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో జాండ్లవారిపల్లె సర్పంచ్ నాగిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 4 నెలల నుంచి గ్రామ పంచాయితీలలో ఎలాంటి సమావేశాలు జరిగిన సర్పంచులకు, అధికారులు సమాచారం ఇవ్వడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎంపిడిఓ మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌లకు సమాచారం ఇస్తామని హామీ ఇచ్చారు. జగనన్న లేఔట్లలో పట్టాలు ఇచ్చిన వారందరూ ఇళ్ల పనులను నెల రోజులలో పూర్తి చేయాలని లేకపోతే ఇళ్లు రద్దు అవుతాయని హౌసింగ్ ఏఈ యోగానంద తెలిపారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లబ్ధిదారులతో మాట్లాడి నిలిచిపోయిన పనులను ప్రారంభించాలని కోరారు. ఎంపిపి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలకు మంజూరు చేసిన పెన్షన్లు తొలగించరాదని అన్నారు. పెన్షన్లు రద్దు అయితే పేదలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు. మండల సర్వసభ్య సమావేశాలకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకునేందుకు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. జడ్పిటీసి రెడ్డిశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో సమావేశాలు నిర్వహించకుండా ఎక్కడబడితే అక్కడ నిర్వహించడం అధికారులకు తగదన్నారు. మోటు మల్లెల నగిరిలోని గ్రామ సచివాలయం సమావేశాలు నిర్వహించకుండా పెండ్లి కణం గుడి వద్ద ఉన్న రైతు సేవా కేంద్రంలో నిర్వహించడం సబబు కాదన్నారు. మండలంలో నవంబర్ 21న నాలుగు చెరువులకు సాగునీటి ఎన్నికలు జరుగుతున్నట్లు ఇరిగేషన్ ఏఈ మునిచంద్ర తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపిలు విజయశేఖర్, నూలు రెడ్డెప్ప, ఎంపిటిసిలు రమణమ్మ, సిరాజున్నిసా, కోఆప్షన్ మెంబర్ ఖాధర్ భాషా, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

మున్సిపాలిటీకు రూ.కోటి ఆదాయం

-ఛైర్మన్ అలీంబాషా

పుంగనూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త

మున్సిపాలిటీకు వివిధ పన్నుల వల్ల రూ.కోటి ఆదాయ ం లభించిందని, దీంతో అభివృద్ధిపనులు చేపడుతామని ఛైర్మన్ అలీంబాషా అన్నారు. మంగళవారం ఉదయం ఆయన అధ్వర్యంలో మున్సిపల్ సర్వసభ్యసమావేశం జరిగింది. అజెండా అంశాలన్నీ ఏకగ్రీవ ఆమోదానికి కౌన్సిల్ సభ్యులు తీర్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన పట్టణాభివృద్ధికి తోడుగా పెరిగిన జనాభా,అవసరాల నేపధ్యంలో కొత్త రోడ్లు, కాలువలు,వీధిదీపాల ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పట్టణంలో ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం వల్లనే అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. పట్టణ శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలకు ప్రణాళికాబద్ధంగా బాటలు వేస్తామని, నక్కబండతో పాటూ వివిధ ప్రాంతాలలో చర్యలకు కార్మికుల కొరత ఉందన్నారు.పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వీధికుక్కలు సమస్య జరిలమైందనా న్నారు. అక్రమలేఔట్లు ప్రజలను నిలువునా ముంచేస్తున్నాయని ఆరోపించారు. అక్రమలేఔట్ల వద్ద బోర్డులు వేసి ప్రజలను అప్రమత్తంచేయాలన్నారు.పలు వార్డుల కౌన్సిలర్లు తమ వార్డులలో చేపట్టాల్సిన అత్యవసర పనులను వివరించారు.వైస్‌ఛైర్మన్‌కొండవీటినాగేంద్ర,లలితారాణి,కమీషనర్ మధుసూదనరెడ్డి,వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

చౌడేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయాలపాలైన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బోయకొండ-మదనపల్లి ప్రధాన రహదారిలో రెండో వంకకు సమీపంలో స్కూటర్ అదుపుతప్పి పడిం ది. ఈ ప్రమాదంలో మండలంలోని 29ఎ.చింతమాకులపల్లికి చెంది న జగజీవన్‌రెడ్డి(47)తలకు బలమైన గాయమైంది. అపస్మార కస్థితి లో వున్న అతన్ని స్థానికులు మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తర లించారు.అక్కడ ఆరోగ్య పరిస్థితి విషమంగా వుండటంతో వైద్యులు తిరుపతి రుయాకు సిఫారస్సు చేసారు.

దాత సహకారంతో వాడుకలోకి రానున్న మరుగుదొడ్లు

చౌడేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త

స్థానిక ఆర్టీసీ బస్టాండులోని మరుగుదొడ్లు దాత సహకారంతో వాడుకలోకి రానున్నాయి. ఆర్టీసీ బస్టాండులో మరుగుదొడ్లు, నీటి వసతి వున్నప్పటికీ దశాబ్దాల తరబడి వినియోగంలో లేవు. దీంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు పడే అగచాట్లు వర్ణణాతీతంగా వుంది. ఈ మేరకు దాత జనసేన నాయకుడు గందోడి చరణ్ రాయల్ బస్టాండులోని మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాడు. దీంతో ప్రయాణీలు, స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

డ్రగ్స్‌వ్యసనానికి వ్యతిరేకంగా డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ

వెదురుకుప్పం,అక్టోబర్ 29 ప్రభాతవార్త :

డ్రగ్స్ వ్యసనానికి బానిస కాకుడదని, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ మరియు ఐక్యూఏసీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సుమరియు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం అలవర్చుకోవడం వలన జీవితంపై తీవ్ర దుష్ప్రభావం కలుగ జేస్తుందన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసలు కావడం వలన ఆరోగ్యం పాడుకావడంతో పాటు శారీరక, మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఏర్పాడుతాయని వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చూచించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోర్డినేటర్, డీఆర్సీ కోఆర్డినేటర్ అరుణ,అధ్యాపకుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

వైసీపీ హయాంలో జరిగిన భూ అక్రమాలు వెలికితీయడం నేరమా..

ప్రజాసంఘాల నాయకులు

డక్కిలి, అక్టోబర్ 29ప్రభాతవార్త;

వైసీపీ ప్రభుత్వంలో జరిగిన భూముల రికార్డుల్లో మార్పిడికి సంబందించి గోల్‌మాల్ జరిగింది.అందుకు సంబందించి పూర్తి సమాచారాన్నీ ఇవ్వాలని డక్కిలి తహశీల్దారుకు మెమోరాండం ఇస్తే వాస్తవాలు తెలుసుకోకుండా టీడీపీ సీనియరు నాయకులు ప్రజా సంఘాల నాయులుపై ఆరోపణలు చేయడంలో అర్థం లేదని ఏపీ ప్రజా సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనరు గద్దల మునెయ్య తెలిపారు. డక్కిలిలో ఆయన పలు ప్రజాసంఘల నాయకులతో కలిసి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్నీ గద్దె దింపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ ప్రజాసంఘాలు దాదాపుగా ఎన్డీఏ కూటమికి పనిచేశాయని చెప్పారు.ఇందులో భాగంగానే తాను కూడా తిరుపతి ఎంపీగా నామినేషన్ వేసి నామినేషన్‌ను ఉపసంహరించుకుని ఎమ్మెలే కురుగొండ్ల రామకృష్ణకు సంపూర్ణ మద్దతు ఇచ్చామని వివరించారు.తాను 2023 ఆగష్టు నుంచి 2024 ఫిబ్రవరి నెల వరకు జరిగిన డక్కిలి మండలంలో జరిగిన భూ రికార్డులు మార్పిడికి సంబందించి సమాచారం అడిగామని తెలియజేశారు.అయితే ఇచ్చిన మెమోరాండంలో ఏఏ అంశాలు ఉన్నాయో సీనియర్లు అయిన టీడీపీ నాయకులు తెలుసుకోకుండా ప్రజాసంఘాల నాయకులు బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అవుతుందని భావించి వాస్తవాలను తెలియజేస్తున్నట్లు తెలిపారు. గతంలో జరిగిన అక్రమాలు వెలుగులోకి రావాలని తాము ప్రయత్నిస్తుంటే ఎన్డీఏ ప్రభుత్వంలో అవినీతి జరగలేదని నాయకులు తెలియజేయడం హస్యాస్పదంగా ఉందన్నారు.ఏపీ ప్రజాసంఘాల వెంకటగిరి ఇన్‌చార్జీ ఎస్‌కే రఫీ, డక్కిలి మండలం కన్వీనరు కరెపం శీనయ్య,తదితరులు పాల్గొన్నారు.

వరి సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

డక్కిలి, అక్టోబర్ 29 ప్రభాతవార్త;

వరి పంట సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వెంకటగిరి వ్యవసాయశాఖ ఏడీ నాగార్జునసాగర్ తెలిపారు. మండలంలోని దగ్గవోలు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా నిమ్మ చెట్లును పరిశీలించి రైతులకు తగు సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ రైతులు విత్తన ఎంపిక నుంచి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరిలో సాగు చేయాల్సిన విత్తనాలు గురించి వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.ఐ. రాజీవన నిమ్మ సాగులో మెలుకువలు గురించి వివరించారు.డక్కిలి వ్యవసాయశాఖ అధికారి విజయభారతి మాట్లాడుతూ విత్తన లభ్యత,కిసాన్ సమ్మాన్ నిధి గురించి రైతులకు తెలియజేశారు. ఇక డక్కిలి పశువైద్యాధికారి కిషోర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో పశువులకు వచ్చే వ్యాధులు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

రీ సర్వేలో జరిగిన తప్పులను సరిచేస్తాం

ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ డివి ప్రసాద్

బాలాయపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీసర్వేలో రైతులకు అన్యాయం జరిగి ఉంటే ప్రస్తుత రి సర్వేలో గ్రామ సభలో శాశ్వత పరిష్కారం చూపుతామని ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ డివి ప్రసాదరావు తెలిపారు. మండలంలోని పాకపూడి ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన రీ సర్వేలో ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ డివి ప్రసాదరావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ సిహెచ్ సుబ్బారాయుడు, మండల సర్వేయర్ కెటి రామారావులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టే సర్వేలు, రెవెన్యూ సదస్సులు జరిగేటప్పుడు కొంత మంది గ్రామస్తులు, రైతులు అందుబాటులో లేకపోవడం వల్లే కొన్ని సమస్యలు వస్తున్నాయని తెలిపారు. అందుబాటులో ఉండి ఆ సమస్యలు పరిష్కరించుకోవాలని చెప్పారు. 30 సంవత్సరాలకు ఒక సారి రీ సర్వే భూములకు నిర్వహిస్తారని అందులో భాగంగానే 2020 - 2024లో గత ప్రభుత్వంలో చేసిన రీ సర్వేలో ఉన్న పొరపాట్లను సరి చేసేందుకు ఈ గ్రామ సభ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 15 రోజులలోగా ఈ వినతులు పరిష్కరిస్తామని డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ సిహెచ్ సుబ్బారాయులు తెలిపారు. క్షేత్ర స్థాయిలో రైతుల భూములను పరిశీలించి సర్వే చేయిస్తామని సిహెచ్ సుబ్బారాయులు తెలిపారు.

బల్లవోలులో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు

గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తానంకి నానాజీ సూచనలతో పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి సహకారంతో బల్లవోలు గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు దువ్వూరు కృష్ణారెడ్డి, దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బల్లవోలు గ్రామ హరిజనవాడలో గత ఐదు సంవత్సరాల నుంచి ప్రజలు నివసించే ఇళ్లకు ట్రాన్స్‌ఫార్మర్‌లో ఓవర్ లోడ్ కారణంగా కరెంట్ సౌకర్యం సరిగా అందక ఇళ్లలోని టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు, మిక్సీలు, గ్రైండర్లు తదితర వస్తువులు చాలా వరకు కాలిపోయేవని అన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి దువ్వూరు కృష్ణారెడ్డి తీసుకెళ్లడంతో ఇదే క్రమంలో ఈ నెలలో గూడూరు డివిజన్ విద్యుత్ సౌకర్యం సరిగా లేక ఇబ్బంది పడుతున్నటువంటి హరిజనవాడలోని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి నూతనంగా రెండు ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేయడం జరిగిం దన్నారు. గత 5 సంవత్సరాల నుంచి అధికారులకు ఎన్నిసార్లు ఈ సమస్యను చెప్పిన పరిష్కారం కాలేదని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలు బాగోగుల కోసం నిరంతరం పరితపించే నాయకుడు పాశం సునీల్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని కేవలం పది రోజుల్లోనే ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయించడం జరిగింది. సకాలంలో స్పందించిన విద్యుత్ శాఖ, ఏఈ బి.శేషాద్రి ఉన్నారు.

విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన పెంపొందించేందుకే

సైన్స్ చెకుముకి పోటీలు నిర్వహిస్తున్నాం, జెవివి నిర్వాహకులు వేగురు రాజేంద్ర

గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

విద్యార్థులకు సైన్స్ పై అవగాహన పెంపొందించేందుకే సైన్స్ చెకుముకి పోటీలు నిర్వహిస్తున్నామని జెవివి నిర్వాహకులు వేగురు రాజేంద్ర తెలిపారు. గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ చెకుముకి పోటీ మండల స్థాయి పరీక్షల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు జెవివి సభ్యులు బహుమతులు అందజేసారు. జెవివి గూడూరు శాఖ నిర్వాహకులు రాజేంద్ర మాట్లాడుతూ సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతున్న ఇంకా మూఢనమ్మకాలు పూర్తి స్థాయిలో పోలేదని చిత్తూరు జిల్లాలో మూఢనమ్మకంతో చనిపోయిన వారు బ్రతికి వస్తారని తల్లిదండ్రులు తమ ఇద్దరు బిడ్డలను చంపేశారని గుర్తు చేశారు. చిన్నతనం నుండి సైన్స్‌పై అవగాహన పెంపొందించేందుకు జేవీవీ ప్రతి సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తుందని నవంబర్ నెలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో గూడూరు విద్యార్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో నారాయణ, నాగరాజు, సుమన్ రెడ్డి, శ్రీనివాసాచారి, చెంచు నారాయణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు నవనీత పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

చిల్లకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త

హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ నగరంలో ఎస్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సిబిఎస్ఇ నేషనల్ వాలీబాల్ (బాలికలు) పోటీలకు ఈ నెల 22 నుంచి 26వ తేది వరకు జరిగిన అండర్ 14, అండర్ 17, అండర్ 19 బాలికలకు వాలీబాల్ పోటీలు నిర్వహించారు. స్థానిక తూర్పు కనుపూరులోని నవనీత పబ్లిక్ స్కూల్ అండర్17 విభాగంలో బాలికలు అర్హత సాధించారు. వారు ఫూల్ ఏలో ప్రథమంగా నిలవడమే కాకుండా మూడవ బహుమతి సాధించారు. నవనీతలో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎ. చందన (17) లోపు విభాగంలో ఉత్తమ లిఫ్టర్‌గా అర్హత సాధించింది. ఈ పోటీల్లో 26 దేశ రాష్ట్రీయ జట్లు పాల్గొనగా 4 విదేశియ జట్లు పాల్గొన్నాయి. అన్నీ కలిపి 30 జట్లలో 3వ బహుమతి సాధించడం మన రాష్ట్రం వారే కాకుండా తెలంగాణ, తమిళనాడు వారు కూడా నవనీత పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ పోటీలలో పాల్గొనేందుకు సహాయ సహకారాలు అందించిన సిఈఓ సుబ్బారావుకి అదే విధంగా అడ్మిన్ ఆఫీసర్ సుమంత్ రెడ్డికి, స్టాప్ నర్సు శశి కుమారికి, ఇంగ్లీష్ టీచర్ వినయ్ బాబుకి, టీమ్ కోచ్ కోదండరామయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నెక్సస్‌వర్స్ 2.0 పోస్టర్ ఆవిష్కరణ

కోట,అక్టోబర్ 29 ప్రభాతవార్త

కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేర్ ఐఎస్‌టిలో మంగళవారం నెక్సస్ వర్స్..2.0 పోస్టర్ ను కళాశాల డైరెక్టర్ డాక్టర్.వి.విజయకుమార్ రెడ్డి , ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సెలర్ డాక్టర్, ఎస్.సురేష్‌బాబులు పోస్టర్‌ను ఆవిష్కరించారు. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 9 న జరగునున్న ఈ జాతీయ స్థాయి సదస్సులో కోడ్ క్వెస్ట్ క్యాప్చర్ ఫ్లాగ్ రివర్స్ కోడింగ్ మరియు ప్రాజెక్ట్ వంటి ఆసకిర్తకరమైన ఈవెంట్లు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు ప్రోగ్రామింగ

ఎంపిడిఓ కార్యాలయంలో ఆయుధపూజ

తిరుపతిరూరల్, అక్టోబర్29 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ ఎంపిడిఓ కార్యాలయంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. తిరుపతిరూరల్ ఎంపిపి వేముల యశోధ, ఉప మండలాధ్యక్షుడు విడుదల మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఆయుధపూజ నిర్వహించారు. ఆయుధపూజ అనేది..జీవితానికి అర్థాన్ని సమకూర్చే అన్ని సాధనాలను గౌరవించే, కృతజ్ఞతలు తెలిపే రోజు అని గుర్తు చేసారు. పురాతన కాలంలో యుద్ధంలో ఉపయోగించే ఆయుధాలను, శత్రువులను ఓడించే సాధనాలుగా పూజించేవారని తెలిపారు. ముందుగా ఎంపిడిఓ కార్యాలయంలో కాళికాదేవి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేసారు. అందరి జీవితాలలో వెలుగు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.రామచంద్ర, ఏఓ రంగనాథం,సీనియర్ అసిస్టెంట్ స్వామి, టైపిస్టు కుమార్ పాల్గొన్నారు.
:

పోలీసు అమరవీరుల సంస్మరణార్థం రక్తదానం

పిటిసి ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం

చంద్రగిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

పోలీసు అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరం నిర్వహించినట్లు పిటిసి ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం తెలిపారు. మండల పరిధిలోని కళ్యాణి డ్యామ్ వద్ద గల పోలీసు శిక్షణ కళాశాలలో మంగళవారం రక్తదాన శిబిరం, ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో సిఐలు ఎ.నిరంజన్‌కుమార్, యు.సదాశివయ్య, మధుసూదన్ రెడ్డి, ఎస్ఐలు ఎస్.వెంకటరమణ, జి.చిన్నరెడ్డెప్ప, కె.అశ్విని, ఆర్ఐలు ఎం.శివశంకర్, వి.చలపతి, ఆర్ఎస్ఐ వెంకీతో కలిసి 18 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో పిటిసి అధికారులకు, సిబ్బందికి (63 మంది) ఉచిత దంతవైద్యశిబిరం నిర్వహించారు.

విద్యుత్ వాడకం అదుపు చేయండి : మున్సిపల్ చైర్మన్

నగరి, అక్టోబరు 29 ప్రభాతవార్త:

మున్సిపల్ అధికారులు, సిబ్బంది విద్యుత్ వాడకాన్ని అదుపు చేయాలని మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ హాలులో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన ఈ మేరకు తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆదేశానుసారం అజెండాను మున్సిపల్ అధికారులు కౌన్సిల్‌కు చదివి వినిపించారు. అజెండాలో పేర్కొన్న అంశాలపై అభ్యంతరాలు ఉంటే తెలపాలన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఉన్న సమస్యలను కౌన్సిలర్లు అధికారుల దృష్టికి తెచ్చారు. మున్సిపల్ చైర్మన్ నీలమేఘం మాట్లాడుతూ మున్సిపాలిటీలో జనరల్‌ఫండ్ చాలా లోటు ఉందన్నారు. ఆదాయం లేదన్నారు. ట్రాన్స్‌కోకు కట్టాల్సిన విద్యుత్ బకాయిలే రూ.6 కోట్లు ఉందన్నారు. వీటిలో నీటి సరఫరాకు ఉన్న 177 మోటార్లకు నెలకు రూ.18 లక్షలు చెల్లిస్తున్నామని, వీధి దీపాలకు నెలకు రూ.10 లక్షలు అవుతోందన్నారు. మరో వైపు ఈటీపీ ప్లాంటు నిర్వహణ చేపట్టిన వారు విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడంతో అది గుదిబండగా మారిందన్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి రావలసిన ఆస్తి పన్ను బకాయిలు రూ.4.30 కోట్లు, నీటి పన్ను బకాయిలు రూ.2.09 కోట్లు ఉందన్నారు. పన్ను వసూళ్ళలో రాష్ట్రంలో చివరి స్థానంలో ఉన్నామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బాలన్, వెంకటరత్నంరెడ్డి, డీఈ రవీంద్రరెడ్డి, సీడీపీవో కృష్ణవేణి, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యారంగంలో సమస్యలు వెంటనే పరిష్కరించాలి..!

నవంబర్ 6న కలెక్టరేట్ వద్ద విద్యార్థుల నిరసన

చంద్రగిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తేజ డిమాండ్ చేశారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఫీజులు రూ.3480 కోట్లు బకాయిలున్నట్లు తెలిపారు. 4 నెలలుగా కూటమి ప్రభుత్వం ఫీజులపై దృష్టి సారించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఎంఎల్ఏ పులివర్తి నాని విద్యారంగ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. విద్యారంగ సమస్యలపై నవంబర్ 6న కలెక్టరేట్ వద్ద విద్యార్థులతో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, ఉపాధ్యక్షుడు అశోక్, జిల్లా నాయకుడు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడి

సత్యవేడు, అక్టోబరు 29 ప్రభాతవార్త:

సత్యవేడు పరిధిలోని అంబాకం, మదనంబేడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రకృతికి అనుగు ణంగా గోమూత్రం, గోపేడ, వేప ఆకులు, స్థానిక వనరులతో వ్యవసాయం చేయడం గురించి తెలియజేశారు. వ్యవసాయ అధికారి మురళి వరిలో కలుపు, ఎరువుల యాజమాన్యం గురించి తెలిపారు.సహాయ వ్యవసాయ సంచాలకులు జె.సుబ్రహ్మణ్యం,వ్యవసాయఅధికారి మురళి, గ్రామ వ్యవసాయ సహాయకులు రుద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank

గూడూరు బ్రాంచ్ (13478)
చెన్నకేశవస్వామి గుడి ఎదురుగా, మిట్టపాలెం
గూడూరు-524101. ఫోన్: 9440905262

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) శ్రీమతి చిట్టేటి సుబ్బరత్నమ్మ, భర్త: సి.హెచ్. నారాయణ, మిట్టతమకూరు, గూడూరు-524409.
(2) శ్రీ చిట్టేటి శ్రీహరి, తండ్రి: సి.హెచ్. నారాయణ, మిట్టతమకూరు, గూడూరు-524409.
(3) శ్రీ కె. వసంత రావు, తండ్రి: వెంకట సుబ్బయ్య, 2-12, పాతూరు, వాటర్ ట్యాంక్ దగ్గర, చీపినపి, కలువోయ, నెల్లూరు-524343.

డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కును అమలు చేయడం కోసం నోటీసు.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ ఋణగ్రహీతలు: శ్రీమతి చిట్టేటి సుబ్బరత్నమ్మ మరియు శ్రీ చిట్టేటి శ్రీహరి వారి బకాయి రూ.24,63,677.60 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై మూడు వేల ఆరు వందల డభ్భై ఏడు రూపాయల అరవై పైసలు మాత్రమే) మరియు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, గూడూరు బ్రాంచ్ అధీకృత అధికారి 15.05.2024వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 08.08.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.13.08.2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 15.05.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.24,63,677.60 (అక్షరాల ఇరవై నాలుగు లక్షల అరవై మూడు వేల ఆరు వందల డభ్భై ఏడు రూపాయల మరియు అరవై పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ డ్రీది. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 21.10.2024, ప్రదేశం:గూడూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank

వెంకటగిరి కోట బ్రాంచ్
వెంకటగిరి కోట, చిత్తూరు జిల్లా, ఎ.పి.
517424. ఫోన్: 08587-246565

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) శ్రీ ఎల్ మహ్మద్ భాషా, తండ్రి: లేటు అబ్దుల్ రహీం, ముదరంపొట్టి గ్రామం, వెంకటగిరి కోట, చిత్తూరు-517424.
(2) శ్రీ షేక్ హజి, తండ్రి: లేటు బషీరుద్దీన్, హెచ్ నెం.2-376, హనుమనపల్లి గ్రామం, వెంకటగిరి కోట, చిత్తూరు-517424.

డియర్ సర్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కును అమలు చేయడం కోసం నోటీసు.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ ఋణగ్రహీతలు: శ్రీ ఎల్ మహ్మద్ భాషా వారి బకాయి రూ.6,68,616.76 (అక్షరాల ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల పదహారు రూపాయల డభ్భై ఆరు పైసలు మాత్రమే) మరియు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, వెంకటగిరికోట బ్రాంచ్ అధీకృత అధికారి 29.02.2024వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 16.05.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.22.05.2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 29.02.2024 నాటికి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.6,68,616.76 (అక్షరాల ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఆరు వందల పదహారు రూపాయల డభ్భై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ డ్రీది. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 21.10.2024, ప్రదేశం:వెంకటగిరి కోట — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank

వెంకటగిరి కోట బ్రాంచ్
వెంకటగిరి కోట, చిత్తూరు జిల్లా, ఎ.పి.
517424. ఫోన్: 08587-246565

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) M/s డీన్ స్టీల్స్, డి.నెం.1-74, పలమనేరు రోడ్డు, హనుమనేపల్లి, వెంకటగిరి కోట, చిత్తూరు-517424.
(2) శ్రీ ఎస్. మౌనుద్దీన్, తండ్రి: ఎస్. ఇసాక్, #1-207, లాంగ్ బజారు, వెంకటగిరి కోట-517424.
(3) శ్రీమతి రెహానా సుల్తానా, భర్త: ఎస్. ఇసాక్, #1-207, లాంగ్ బజారు, వెంకటగిరి కోట-517424.

డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కును అమలు చేయడం కోసం నోటీసు.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ ఋణగ్రహీత: M/s డీన్ స్టీల్స్, ప్రొప్రయిటర్: శ్రీ ఎస్. మౌనుద్దీన్ వారిని బకాయి రూ.13,70,221.02 (అక్షరాల పదమూడు లక్షల డభ్భై వేల రెండు వందల ఇరవై ఒక రూపాయల రెండు పైసలు మాత్రమే) మరియు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, వెంకటగిరికోట బ్రాంచ్ అధీకృత అధికారి 30.03.2024వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 12.07.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.17.07.2024న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.03.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.13,70,221.02 (అక్షరాల పదమూడు లక్షల డభ్భై వేల రెండు వందల ఇరవై ఒక రూపాయల రెండు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ డ్రీది. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 21.10.2024, ప్రదేశం:వెంకటగిరి కోట — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank

పాకాల బ్రాంచ్ (5520)
డి.నెం. 9, 4, బజారు వీధి, రబూపుర,
పాకాల, ఆంధ్రప్రదేశ్ -517112, ఎ.పి.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) శ్రీమతి ఎమ్. జానకి (ఋణగ్రహీత), తండ్రి: ఎమ్ లక్ష్మయ్య, భర్త: వి. భాస్కర్, 1) డి.నెం 14-16, గుచర్లబంద, గోర్నాదు గ్రామం, పెద్దగోర్నాదు మండలం, పాకాల-517112. 2) డి.నెం.5-53/2, ఫ్లాట్ నెం. 26, సర్వే నెం. 1167, మురళీనగర్, భరతమిట్ట, పాకాల-517112.
(2) శ్రీ వి. భాస్కర్ (సహ-ఋణగ్రహీత), తండ్రి: మల్లయ్య, 1) డి.నెం. 14-69, కమతంపల్లి, పాకాల-517112, 2) డి.నెం.5-53/2, ఫ్లాట్ నెం. 26, సర్వే నెం. 1167, మురళీనగర్, భరతమిట్ట, పాకాల-517112.

డియర్ సర్/మేడమ్,

విషయం: సర్ఫేసి చట్టం, 2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కును అమలు చేయడం కోసం నోటీసు.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ ఋణగ్రహీతలు: శ్రీమతి ఎమ్. జానకి మరియు శ్రీ వి. భాస్కర్ వారి బకాయి రూ.38,31,965.32 (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) మరియు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, పాకాల బ్రాంచ్ అధీకృత అధికారి 09.07.2024వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 08.10.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఆంధ్రప్రభ (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.12.10.2024 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 09.07.2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి రూ.38,31,965.32 (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ముప్పై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ డ్రీది. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది: 21.10.2024, ప్రదేశం:పాకాల — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

జయరామ్‌రెడ్డి కుటుంబాన్ని ఆర్‌కె రోజా పరామర్శ

నింద్ర, అక్టోబర్ 29 ప్రభాతవార్త :

నింద్ర గ్రామానికి చెందిన వైకాపా సినియర్ నాయకు రాలు,వైసిపి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి మేరీ భర్త జయరామ్‌రెడ్డి ఆకస్మికంగా గుండె పోటుతో మరణిం చడంతో వారి కుటుంబాన్ని మాజీ మంత్రివర్యులు ఆర్‌కె రోజా మంగళవారం నింద్రలోని వారి ఇంటికి వెళ్ళి జయరామ్‌రెడ్డి భౌతికాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించినారు.మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ వారి కుటుంబాన్ని పార్టీ అన్ని విదాలుగా ఆదుకుంటుందని తెలిపారు.యంపిపి దీపా జలంధ ర్‌రాజు,మండల వైకాపా కన్వీనర్ వేణురాజు, కో..ఆప్షన్ మెంబరు అనిల్‌కుమార్,యంపిటిసి విజేష్, నాయకులు దామోధ్‌రం,సత్యరాజ్, మునిక్రిష్ణారెడ్డి, బాబురెడ్డి,సుబ్రమణ్యం యాదవ్, శివలింగం ఆచ్చారి,మునిరాజ్,వీరయ్య నాయుడు,రాము,రేవతి,మహేష్, పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో సిపిఆర్‌పై శిక్షణ

తిరుపతి విద్య, అక్టోబర్ 29 ప్రభాతవార్త

శ్రీ పద్మావతి మహిళా వర్సి టీలోని నర్సింగ్ కళాశాల చంద్రగిరిలోని మోడల్ రూర ల్ హెల్త్ రీసెర్చ్ యూని ట్(ఎం. ఆర్.హెచ్ జయు) ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా 2024 అక్టోబర్ 29 మరియు 30 తేదీలలో నర్సింగ్ విద్యార్థులకు సీపీఆర్ శిక్షణపై వర్క్‌షాపును నిర్వహిస్తున్నారు. ఈ వర్క్‌షాప్ లో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్స్ మరియు బి.ఎన్.సి నర్సింగ్ విద్యార్థినలకు ముఖ్యమైన సీపిఆర్ సాంకేతికతలలో శిక్షణ ఇవ్వడం జరిగింది.నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి గంగా భవాని,శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసన్ విభాగాధిపతి మరియు వైస్ ప్రిన్సిపాల్ డా.సునీత,హైదరాబాద్ ఐసిఎం ఆర్-నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ లోని క్లినికల్ ఎపిడెమియాలజీ డివిజన్ విభాగాధిపతి,సైంటిస్ట్ జి అయిన డా.జె.జె బాబు గెడ్డం ఈ వర్క్ షాప్ ఆర్గనైజర్స్ కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.ఎం.ఆర్.హెచ్.ఆర్.యు.శాస్త్రవేత్తలు డా.యు.వి ప్రసాద్ మరియు డా.జి వెన్నెల సాహితి,స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.వి.చంద్రశేఖర్ మరియు స్విమ్స్ ఫిజియోథెరపీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.సురేష్ కుమార్ ఈ వర్క్‌షాప్‌లో రిసోర్స్ వర్సన్స్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి సిపిఆర్ గురించి సవివరంగా బోధన, ప్రణాళికలో ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించడం ద్వారా సమగ్ర శిక్షణ అందించబడుతున్నది.

క్యాట్ ఒలంపిడ్ పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

పుత్తూరురూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే క్యాట్ పరీక్షల్లో పుత్తూరు పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. గణితంలో 31 మంది, బౌతిక శాస్త్రంలో 23 మంది, రసాయనిక శాస్త్రంలో 19 మంది, లెవెల్-2 పరీక్ష

శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనను చక్కదిద్దిన... ఆజాద్!

-నూతన ఇఓగా బాపిరెడ్డి నియామకం

బాబిరెడ్డి- ఆజాద్

శ్రీకాళహస్తి, అక్టోబర్ 29 ప్రభాతవార్తఆయన పరిపాలించింది 40 రోజులు మాత్రమే. ఆయన హయాంలో దసరా ఉత్సవాలతో పాటుగా, గత కొన్ని సంవత్సరాలుగా గాడితప్పిన ఆలయాన్ని గాడిన పడేయటంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు, సంస్కరణలు సత్ఫలితాలు నిచ్చాయి. ప్రభుత్వం శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా డెప్యూటి కలెక్టర్ బాబిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఈ నేపథ్యంలో డెప్యూటి కలెక్టర్‌గా పని చేస్తూ పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న టి.బాబిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారిగా బాబిరెడ్డిని నియమిస్తారని వార్త దినపత్రికలో ఈ నెల23న ప్రచురితమైంది.

పరిపాలనలో సత్ఫలితాలు :

గత ఐదేళ్ళ పాటు అధికార పార్టీ నాయకుడు గీచిందే గీత చేప్పిందే చట్టంగా సాగింది. బడ్జెట్‌తో సంబంధం లేకుండా శివరాత్రి నిర్వహించింది కూడా గత పాలకుల హయాంలోనే. అయితే ఇక్కడ ఇఓగా పనిచేసిన ఆర్‌జెసి ఎన్‌వియస్‌ఎన్ మూర్తి మూడు నెలల పాటు పరిపాలిస్తే ఆలయంలో ఆర్థిక వనరులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆయనను బదిలీతో, ఆయన స్థానంలో ఎవ్వరిని ప్రభుత్వం నియమించలేదు. దాంతో తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ బాధ్యతలు చేపట్టారు. ఆయన స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచించిన సంస్కరణలను అమలు చేయటంలో సఫలీకృతులయ్యారు. ఆజాద్ 40 రోజుల పాలనలో గతంలో నానుడుగా వ్యవహారించిన పలు సంస్కరణలు యుద్ధప్రాతిపదికపై అమలు చేసారు. వివాదాస్పదంగా మారిన కార్‌పార్కింగ్, అలాగే సెక్యూరిటి టెండర్లను సెంట్రలైజ్ చేసారు. ఇక ఆలయంలో దళారుల దందాను కట్టడి చేసారు. ఆయన ఎప్పుడు పర్యవేక్షిస్తారో తెలియక సిబ్బందికి ముచ్చెమటలు పట్టేవి. ఇలా పరిపాలనలో పట్టు సాధించారు. అంతేకాక ఆధ్యాత్మిక పరంగా పలు సంస్కరణలు తీసుకొచ్చారు. అయితే స్థానికులకు దర్శనాలు, రాహుకేతుదోష నివారణ పూజలకు హాజరయ్యే భక్తులకు డ్రెస్ కోడ్‌లాంటి నిర్ణయాలు భక్తుల మనో భావాలను దెబ్బతీసేవిగా మారాయి. పరిపాలనపై వ్యతిరేకత చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనలో ఓ వైపు ఇఓ ఆజాద్ నిర్ణయాలను అమలు చేయటానికి ఇంజనీరింగ్ విభాగంలో పరుగులు తీసే ఇఇ మురళీధర్‌రెడ్డి తోడయ్యారు. ఇద్దరి కాంబినేషన్‌లో టెండర్ల ప్రక్రియ పరుగులు తీసింది. అర్థాంతరంగా ఆగిన పనుల్లో వేగం పుంజుకుంది. ముఖ్యంగా సేవలన్ని ఆన్ లైన్ చేయటం ద్వారా అవినీతికి చెక్ పెట్టారు. భక్తులకు అందించే సేవలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన భావించి అమలు చేసారు. ఎప్పటి నుంచో తెరచుకోని కృష్ణారెడ్డి మండపంలో లగేజి లాకర్లు, సేవల టిక్కెట్ల కౌంటర్‌ను ఏర్పాటు చేసారు. భక్తుల సౌకర్యార్థం మూడేళ్ళ క్రితం నిర్మించి ప్రారంభించని మరుగుదొడ్లను ప్రారంభించారు. అంతేకాక మాస్టర్‌ప్లాన్ ఫైల్ దుమ్ముదులిపారు. ఎన్నో మంచిపనులు చేసినప్పటికి కొన్ని భక్తుల మనోభావాలకు వ్యతిరేక నిర్ణయాలు విమర్శలకు అవకాశం కల్పించింది.

ఇంకొంత కాలం ఉండి ఉంటే బాగుండేది!

అయితే విధి నిర్వహణలో కర్కసంగా వ్యవహారించిన ఇఓ ఆజాద్‌కు సంబంధించి ఉద్యోగులు కూడా ఆయన మంరి కొంతకాలం ఉండి ఉంటే బాగుండేదని భావిస్తున్నారు. కొత్త ఇఓ నియామకం ఉత్తర్వులు వెలువడిన తరువాత ఆలయంలో ఉద్యోగులు ఆజాద్ మరి కొంత కాలం ఉండి ఉంటే పరిపాలన అంతా చక్కబడేదనే అభిప్రాయం వ్యక్తమౌతుంది.

ఎన్‌బికేఆర్‌లో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు

కోట,అక్టోబర్ 29 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని మంగళవారం ఐఈఈఈ విద్యార్థి ఫోరం,మరియు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేసన్ ఇంజినీరింగ్ విభాగం సంయక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ఆవిష్కార్.2 కే 24 విజయవంతం అయింది. ముందుగా కళాశాల డైరెక్టర్,డాక్టర్, వి.విజయకుమార్ రెడ్డి,ప్రోపెసర్ నాగిరెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపోందిచుకొవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పేపర్ ప్రెజెంటేషన్ పోస్టర్ ప్రెజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్సెపో క్విజ్, సెల్ఫీ గేమ్ తదితర పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజయం సాధించిన వారికి డైరెక్టర్ చేతుల మీదగా బహమతులను ప్రదానం చేశారు. ప్రోఫెసర్ డాక్టర్ నాగిరెడ్డి,కన్వీనర్, ప్రోఫెసర్, బి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దారి దోపిడి చేసిన వారికి రిమాండ్

రేణిగుంట, అక్టోబర్ 29 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా ఎస్పి సుబ్బరాయుడు ఆదేశాల మేరకు డిఎస్పి శ్రీనివాసరావు సూచనలతో రూరల్ సిఐ మురళీకృష్ణ పర్యవేక్షణలో గాజులమండ్యం ఎస్ఐ సుధాకర్ తమ సిబ్బందితో దారి దోపిడికి పాల్పడిన వ్యక్తులను మంగళవారం అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా చెన్నై నుండి శివకుమార్ ఆదివారం ఆర్ధరాత్రి బస్సులో వచ్చి గాజుల మాంధ్యం సర్కిల్ వద్ద దిగి రేణిగుంట రైల్వే స్టేషన్ వెళ్లడానికి వాహనాల కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులు అత్తూరు వైపు నుండి ఆటోలో వస్తున్నారు. రోడ్డు పక్కన నిలబడిన వ్యక్తిని బెదిరించి అతని వద్ద ఉన్న సెల్ ఫోన్‌ను లాక్కున్నారు. అతనిని బెదిరించి గూగుల్ పే పాస్వర్డ్‌ను తెలుసుకున్నారు. పాస్వర్డ్ ఉపయోగించి గూగుల్ అకౌంట్‌లో ఉన్న 1988 రూపాయిలు తమ అకౌంట్‌లోకి ట్రాన్స్ఫర్ చేసుకున్నారు. రేణిగుంట జ్యోతి నగర్ వద్ద అతనిని దింపేసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మంగళవారం నిందితులను రేణిగుంట రైల్వే పార్కింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారి వద్ద మొబైల్ ఫోన్, నేరం చేయడానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నారు. నిందితులైన రేణిగుంట వడ్డీమిట్టకు చెందిన దిలీప్ (19), వడమాలపేట మండలం చెంగళరాజు కండ్రికకు చెందిన గుణశేఖర్ (20)లను రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు చిన్నపిల్లల కావడంతో వారి వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు. 24 గంటల్లో కేసు చేధించిన ఎస్ఐ సుధాకర్, కానిస్టేబుళ్లు వేణు, రాజేంద్రలను పోలీస్ అధికారులు అభినందించారు.

వైభవంగా కల్యాణ వెంకన్న స్వామివారి పవిత్రోత్సవాలు

చంద్రగిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళ వారం పవిత్ర సమర్పణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణ వెంకన్న వారి పవిత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి, తోమాల అర్చనాది నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 1గంట వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ గావించారు. సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామి వారు తిరుచ్చిపై తన దేవేరులతో ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్స్ వల్లంశెట్టి రమేష్‌కుమార్, తేనెపల్లి వెంకటస్వామి, మునిబాలకుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ అర్చకులు పార్థసారథి, బాలాజీ రంగాచార్యులు, నారాయణం శేషాచార్యులు, కేనమాకుల పల్లి నారాయణాచార్యులు, సిబ్బంది చెంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీపోటీల్లో చిత్తూరు బాలికల జట్టు విజయం

-జట్టుకు ప్రముఖుల ప్రశంసలు

చౌడేపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి అండర్-17 బాలికల కబడ్డీ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు విజయం సాధించింది. దీంతో పలువురు ప్రముఖులు జట్టుకు ప్రశంసల జల్లు కురిపించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో గత రెండు రోజులుగా అండర్-17 బాలబాలికల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు జరిగాయి. తొలి నుంచి ప్రతిభ కనబరస్తూ వచ్చిన చిత్తూరు జిల్లా బాలికల జట్టు శ్రీకాకుళంతో తలబడింది. చివరి వరకు ఉత్కంఠంగా జరిగిన హోరాహోరీ పోరులో చిత్తూరు జిల్లా జట్టు విజయకేతనం ఎగరేసి జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించింది. బాలుర జట్టు 4వ స్థానంతో సరిపెట్టుకొంది. కాగా జట్టుకు చౌడేపల్లి ఉన్నతపాఠశాల ఆతిధ్యమిచ్చింది. విజయంలో కీలక పాత్ర పోషించిన పిఇటి రాజేంద్రను ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి అభినందించారు.

ప్రశంసలు : రాష్ట్రస్థాయి పోటీల్లో చిత్తూరు జిల్లా బాలికల జట్టు విజయం సాధించడం పట్ల పలువురు ప్రముఖులు ప్రశంసల జల్లు కురిపించారు. మండల తేదేపా అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి, యువనేత మాదిరాజు ప్రదీప్‌రాజు, సీనియర్ నాయకుడు లక్ష్మణరాజు(పతిరాజు), పారిశ్రామికవేత్త కెసి నవీన్‌బాబు, బిసినేత ఆవుల రామచంద్రయ్య, తదితరులు అభినందించిన వారిలో వున్నారు.

శ్రీస్వామి హథీరాంజీ ఆలయంలో బర్సీ మహోత్సవం

తిరుపతిరూరల్, అక్టోబర్29 ప్రభాతవార్త: శ్రీహథీరాంజీ బావాజీ 'బర్సీ' ఉత్సవాన్ని మంగళ వారం వేదాంతపురం గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన బావాజీ ఆలయంలో నిర్వహించారు. శ్రీసేవాలాల్ మహారాజ్ జన్మస్థలమైన సేవగడ్ గుత్తి నుండి ప్రారంభమై బంజారా తండాలన్నీ అఖండ జ్యోతితో పర్యటిస్తూ తిరుపతి గాంధీరోడ్‌లోని హతీరాంజీ మఠంలో దర్శించి మహాభోగ్ బండరో హోమం నిర్వహించారు. సప్తగిరులపై వెలసిన బాలాజీ మందిరం ప్రక్కన ఉన్న హథీరామ్ మఠంలో పూజలు నిర్వహించటం అనవాయితీ. క్రీస్తుశకం 1529లో పాప వినాశనం శ్రీవేణుగోపాల స్వామి మందిరం పక్కన జీవ సమాదైన హథీరాంజీ బావాజీని దర్శించుకుని భోగ బండారో కార్యక్రమాలను నిర్వహిస్తారు. స్వామి జీవ సమాదైన రోజున బర్సీ ఉత్సవాన్ని బంజరా భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారని ఆల్ ఇండియా బంజరా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు, బావాజీ ఆలయ ధర్మకర్త శివ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిశోర్, శివప్రసాద్, శ్రీనివాసులు, కుసుమ, హరి, గోబ్రే నాయక్, బాలాజీ, లలిత తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో రెచ్చిపోతున్న రియల్ ఎస్టేట్ మాఫియా

: సమాదిని ధ్వసం చేరంటు బాదితలు గగ్గోలు

వెంకటగిరిరూరల్, అక్టోబర్ 29 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా వెంకటగిరిలో రియల్ ఎస్టేట్ మాఫియాలో టిడిపి,జనసేన పార్టీల పై ఓ ప్రభుత్వ ఉద్యోగి సోమవారం సంచలన ఆరోపణలు చేశారు.1క్రమంగా తమ స్థలాన్ని అక్రమించారంటు ప్రభుత్వ ఉద్యోగి శ్రీహరి అతని బార్య న్యాయవాది లత దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమణలో బాగంగా అమ్మనాన్నల సమాధి కూల్చేశారంటూ న్యాయవాదిలత తీవ్ర మనోవేదనకు లోనయ్యారు.ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో భాదితులు పిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.దీని వెనుక టిడిపి.జనసేన ఇద్దరు నేతలపై భిదిత దంపతులు తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ విషయంలో తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఎవర్ని వదలం అంటూ బాదితులు మండిపడ్డారు.

అమెరికా పర్యటనలో నగరి ఎమ్మెల్యే భానుప్రకాష్

నగరి, అక్టోబరు 29 ప్రభాతవార్త: అమెరికాలో మంత్రి నారా లోకేష్ పర్యటనలో నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొన్నారు. మంత్రి లోకేష్‌తో కలసి వివిధ కంపెనీల అధికారులతో నగరి ఎమ్మెల్యే పర్యటించారు.

ఘనంగా ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

చిల్లకూరు, అక్టోబర్ 29 ప్రభాతవార్త : చిల్లకూరు మండలంలోని మోమిడి ఎంపియుపి పాఠశాల నందు 9వ జాతీయ ఆయుర్వేద వారోత్సవాలు ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. తొలుత మోమిడిలోని డిస్పెన్సరీలో ధన్వంతరి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆయుర్వేద వైద్యులు మాట్లాడుతూ ఆయుర్వేదం మన పూర్వీకుల నుండి తరతరాలు వస్తున్న సాంప్రదాయమైన, ప్రకృతి వైద్యం అని తెలిపారు. ఆయుర్వేదంలో ఔషధ గుణాలు కలిగి వుండడం వల్ల వివిధ రకాల రోగాలను నయం చేసే గణాలు కలిగి ఉంటాయన్నారు. ప్రకృతి సిద్ధమైన వన మూలికలు, వేర్లలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉండడం వల్ల ఎటువంటి రోగాలైనా నయం చేస్తుందన్నారు. అనంతరం నెల్లూరులోని శ్రీ సాయిరామ్ ఇంగ్లీస్ మీడియం స్కూల్ నందు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ వైద్యులు కలపాటి శేఖర్, ఎఎన్ఎం డి. రిట, ఆఫీస్ సబార్డినేట్ హైమావతి, ఎంపియుపి పాఠశాల ఉపాధ్యాయులు, విలేజ్ సెక్రటరీ సిబ్బంది అశోక్, నాగరాజు, గ్రామ సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

స్విమ్స్ యూనివర్శిటీలో ధన్వంతరీ జయంతి వేడుకలు

తిరుపతి హెల్త్, అక్టోబర్ 29 ప్రభాతవార్త : స్విమ్స్‌లో మంగళవారం శ్రీ పద్మావతి ఆడిటోరియంలో ఆయుర్వేద శాస్త్ర పితమహుడు ధన్వంతరి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వి కుమార్, పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషాకళావత్, డా. వనజాక్షమ్మ, డా. రవి శంకర్ జ్యోతిని వెలగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ధన్వంతరి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాలులు అర్పించారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్‌వి కుమార్ మాట్లాడుతూ ధన్వంతరి గురించి ఇప్పటి తరంలో చాలా మందికి తెలియదని, ఈ ధన్వంతరి ప్రస్తావన మన ప్రాచీన గ్రంథాల్లో, ధార్మిక ప్రచారాల్లో, వ్యావహారిక కథలతో పాటు అనేక సందర్భాల్లో వినిపిస్తుందని పేర్కొన్నారు. కేవలం మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోని జర్మని, ఆమెరికా, రష్యా, బ్రిటన్ వంటి దేశాల్లో కూడా ధన్వంతరికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. నేటికి మనలో చాలా మంది వైద్యులు తమకు వైద్యం చేసి శక్తిని పెంచమని ధన్వంతరికి ధన త్రయోదశి రోజున పూజలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. వరుణ్, డా. శార్వణి, డా. రామారావు, డా. సుమ, డా. నిఖిత, డా. రాజు, ఎస్ఐ మెడికల్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరు కలిసి కట్టుగా పని చేయాలి

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి-జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్

తిరుపతి హెల్త్, అక్టోబర్ 29 ప్రభాతవార్త : అందరు కలిసికట్టుగా పని చేసి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతికి విచ్చేసిన రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఉమ్మడి జిల్లా కూటమి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన మూడు పార్టీలు సమానంగా గౌరవింపడుతున్నాయన్నారు. తిరుపతి పార్లమెంటు ప్రతి నియోజకవర్గ ఎన్‌డిఎ కూటమి నాయకులతో మినిస్టర్ సత్యప్రసాద్ టిడిపి నరసింహ యాదవ్ జనసేన డాక్టర్ హరి ప్రసాద్, బిజేపి అజయ్, ఎన్డీఏ నాయకులతో సమావేశమై కూటమి నాయకులందరూ కలసికట్టుగా పనిచేయాలి, చిన్న చిన్న సమస్యలను ప్రక్కన పెట్టి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్, బిజేపి అజయ్ కుమార్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీకాంత్, చిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాద్ రావు, మాజీ మంత్రి పనబాక లక్ష్మి, సూళ్లూరుపేట, సత్యవేడు, వెంకటగిరి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతాం

వెంకటగిరి, అక్టోబర్ 29 ప్రభాతవార్త : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల డిమాండ్ పరిష్కరించక పోతే సమ్మెకు దిగుతామని సిఐటియు జిల్లా సభ్యులు వడ్డీపల్లి చంగయ్య తెలిపారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య ఇంజనీరింగ్ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. వెంకటగిరి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు, ఇంజనీరింగ్, పర్మినెంట్ కార్మికులు డైలీ వేజెస్ కార్మికులుగా పని చేస్తూ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ ఆర్. శ్రీధర్‌కి సమస్యలతో కూడిన సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యం, పర్యావరణం, మున్సిపాలిటీ పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులతో పాటు పర్మినెంట్ సిబ్బంది, కోవిడ్, బదిలీ కార్మికులు, డ్రైవర్లు సేవలు చేస్తున్నారని అన్నారు. అయితే కార్మికులు, డ్రైవర్లు సేవలు చేస్తున్నారని అన్నారు. అయితే కార్మికులకు చట్టబద్ధమైన భద్రతా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. రక్షణ పరికరాలు, పనిముట్లు, యూనిఫారాలు, చెప్పులు, సబ్బులు, నూనెలు సకాలంలో ఇవ్వాలని అన్నారు. ఈపీఎఫ్ పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు 2 లక్షల రూపాయిల ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని అన్నారు. ఆస్క్యాస్ ద్వారా రిటైర్మెంట్ చేసిన కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించాలని అన్నారు. డ్రైవర్లకు జీవో ఎంఎస్ నెంబర్ 36వ తేది 1.03.2024 ప్రకారం రూ. 24500లు వేతనం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు వెంకటగిరి పట్టణ కార్యదర్శి ఎస్.ప్రసాద్, నాయకులు పి. సుబ్రమణ్యం, వెంకటమ్మ, ఆర్ మని, తదితరులు పాల్గొన్నారు.

విద్యాదీవెన బిల్లులు విడుదల చేయాలని నిరసన

తొట్టంబేడు, అక్టోబర్ 29 ప్రభాతవార్త : దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విద్యాదీవెన వసతి దీవెన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద విద్యారంగ సమస్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు గురవయ్య మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెన బిల్లులు రూ.3,480 కోట్లు మేరకు పేరుకుపోవడంతో పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా వాపోయారు. ఇంటర్ విద్యార్థులకు మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. డేవిడ్, నాగరాజు, గంగాధర్, శ్యాం, భువనేష్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడి ఉద్యోగుల బ్యాంకు డైరెక్టర్లు వీరే

తిరుపతి,అక్టోబర్ 29ప్రభాతవార్త: టిటిడి ఉద్యోగుల బ్యాంకు సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో బ్యాంకు డైరెక్టర్లుగా 7మంది గెలిచారు. సుమారు 26మందికిపైగా పోటీచేయగా ఉద్యోగులు తమ సంక్షేమాన్ని పట్టించుకునే నేతలను ఎన్నుకున్నారు. తలారి మహేశ్ 2,423ఓట్లు, చీర్లకిరన్ 1,889ఓట్లు, అమ్మిటి మునివెంకటరెడ్డి 2,312ఓట్లు, గంగ రాజ్‌కుమార్ 2,246ఓట్లు, దొరైరాజు 1,727ఓట్లు, ఆర్.కిశోర్ 1,503ఓట్లు, టి.హేమసుథ 1,487ఓట్లుతో గెలిచారు. కాగా ఈ బ్యాంకు డైరెక్టర్లు అధ్యక్షుడిని ఎన్నుకోవాలి. మిగిలిన వాళ్ళు బ్యాంకు డైరెక్టర్లుగానే సేవలందిస్తారు. ఈ దఫా తలారి మహేశ్ బ్యాంకు ఛైర్మన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది.

ఘనంగా నగర పాలక సంస్థలో ఆయుధ పూజ

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త : తిరుపతి నగర పాలక సంస్థలో మంగళవారం సాయంత్రం ఆయుధ పూజ నిర్వహించారు. ఆయుధ పూజలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్ మౌర్య పాల్గొని అమ్మవారికి, నగర పాలక సంస్థ వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ ఆయుధ పూజ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, మేనేజర్ హసీమ్, డిఈలు, తదితరులు ఉన్నారు.

ధన్వంతరి మూర్తికి విశేష పూజలు

తిరుపతి,అక్టోబర్ 29ప్రభాతవార్త: దేవతల వైద్యగురువు ధన్వంతరి జయంతి సందర్భంగా మంగళవారం రాయలసీమ రంగస్థలి, చిగోరా ఆధ్యాత్మికసంస్థ సంయుక్తంగా విశేష పూజలు నిర్వహించారు. రాములవారి దక్షిణమాఢవీధిలోని చిగోరా కార్యాలయంలో ధన్వంతరిమూర్తి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి పుష్పాంజలి ఘటించారు. దేవతలకు అపరిమితమైన వైద్యవిధానాన్ని అందించి మనుషుల జీవనవిధానాన్ని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల గోపీనాథరెడ్డి, శేషగిరిరావు, భాగవతుల జయలక్ష్మి, దాక్షాయణి, సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

**శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్‌కు 55 లక్షల చెకు ను టిడిడి అడిషనల్ ఇ.ఓ వెంకయ్య చౌదరికి అందిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ ఎ.మణిమేఖలాల్, జోనల్ హెడ్ మరియు ఎస్ఎల్‌బిసి ఛైర్మన్